జయంతి తే సుకృతినో రససిద్ధాః కవీశ్వరాః

# జయంతి

కోవెల సంపత్కుమారాచార్య స్మారక
ప్రత్యేక సంచిక
(అక్టోబర్ 2010- మార్చి 2011)



# KAKATIYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCE, WARANGAL – 506 015
## (Sponsored by Ekasila Education Society, Warangal)

**Courses Offered:**

| B.Tech. | Seats | Results |
|---|---|---|
| Civil Engineering * | 60 | 94% |
| Mechanical Engineering * | 120 | 95% |
| Electronics & Instrumentation Engineering * | 60 | 100% |
| Computer Science & Engineering * | 120 | 96% |
| Information Technology | 60 | 98% |
| Electronics & Communication Engineering* | 90 | 97% |
| Electrical & Electronics Engineering | 60 | 93% |

| M.Tech. | Seats | Results |
|---|---|---|
| Structural & Construction Engineering | 24 | 80% |
| Design Engineering | 24 | 100% |
| Digital Communications | 25 | 100% |
| Software Engineering | 25 | 100% |
| VLSI & Embedded Systems Design | 18 | 94% |
| Master of Computer Applications | 60 | 94% |
| Master of Business Administration | 60 | 82% |
| M.Sc. Chemistry | 30 | 23% |
| M.Sc. Mathematics | 30 | 33% |
| M.Sc. Physics | 24 | 40% |

| Ph.D. | Seats |
|---|---|
| Chemistry | 4 |

Recognized as Research Centre by Kakatiya University, Warangal, in Civil Engg., Computer Science & Engg., Electronics & Instrumentation Engg., Mechanical Engg., Chemistry and Mathematics. 27 Research scholars are enrolled for Ph.D. program

* Accredited by National Board of Accreditation, AICTE, New Delhi.

**Excellent Placements 2007-2008 :** 76% , **2008-2009 :** 58%, **2009-2010:** 67% (Ongoing)
**2010-2011:** (commences w.e.f. December, 2010)

- **The Institute is in the list of Top 50 Private Engineering Colleges in India**
- **Rated 4 Star – Published in "Bhavitha, dt. 9.7.2009" – a supplement of Sakshi - leading daily news paper**
- **7th among top 100 colleges in Andhra Pradesh in 2010**

**Dedicated and qualified faculty of 190**
**Separate Hostels for Boys and Girls in the campus.**
**Indoor Games Complex, 4 Mbps wireless Internet connectivity,**
**Staff Quarters, Digital Library equipped Central Library**

For details visit our website: **www.kitswgl.org**

**Sri E.THOTHAM REDDY**
Treasurer

**Capt. V.LAKSHMIKANTHA RAO**
Ex MLA
Secretary & Correspondent
Former B.C. Welfare Minister
Govt. of A.P.

**Prof. C.V.GURU RAO**
Principal

**Sri V.RAJESHWAR RAO**
Former M.P.
President
Ekasila Education Society
Warangal

**Sri A.MURTHY RAJU**
Chairman
Governing Body
Kakatiya Institute of Technology & Science
Warangal

# జయంతి

త్రైమాసిక సాహిత్య సాంస్కృతిక వైజ్ఞానిక పత్రిక

**చందా వివరాలు:**

| | | | |
|---|---|---|---|
| పోషక సభ్యత్వం<br>(దాతలు మరియు ఫిలాంత్రపిస్ట్స్) | రూ. 10,000/- | $ 1000 | £ 700 |
| శాశ్వత సభ్యత్వం<br>(విద్యా సంస్థలు మరియు వ్యక్తులు 12 సం॥లు) | రూ. 2,000/- | $ 200 | £ 150 |
| శాశ్వత సభ్యత్వం<br>(వ్యాపార మరియు వాణిజ్య సంస్థలు 12 సం॥లు) | రూ. 5,000/- | $ 500 | £ 350 |
| మూడేళ్ళ చందా<br>(విద్యా సంస్థలకు మాత్రమే) | రూ. 500/- | $ 50 | £ 40 |

విషయసూచిక


| విషయసూచిక | | రచయిత | పేజి. |
|---|---|---|---|
| 1. | **కోవెల సంపత్కుమారాచార్య స్మృతి** | | |
| | రసాత్మక ధిషణ | డా॥ సి.నారాయణరెడ్డి | 4 |
| | సంపత్కుమార పదమాలికా | శ్రీభాష్యం విజయసారథి | 5 |
| | కోట బురుజు కూలిపోయింది | చుక్కా రామయ్య | 6 |
| | సంపత్కుమారగారు – నేను | డా॥ అనుమాండ్ల భూమయ్య | 7 |
| | అజాతశత్రువు | ప్రొ॥ ఎస్.లక్ష్మణమూర్తి | 12 |
| | మరిచిపోలేని మహామనీషి | డా॥ కె.ఎల్.వి.ప్రసాద్ | 13 |
| | ప్రతిభా పాండిత్యాల ప్రతీక | డా॥ జె.బాపురెడ్డి | 14 |
| | నిత్య త్రిదశుడు | ఫణిహారం వల్లభాచార్య | 15 |
| | నాకు తెలిసిన సంపత్కుమార | అంపశయ్య నవీన్ | 16 |
| | అక్షరాశ్రువులు | ముదిగొండ వీరభద్రయ్య | 21 |
| | మా పరిచయం | వరవరరావు | 24 |
| | మేమిద్దరం (వరవరరావు గురించిన కవిత) | సంపత్కుమారాచార్య | 26 |
| | సంపత్కుమార వ్యక్తిత్వం | భండారు సదాశివరావు | 27 |
| | సాహితీ వనమాలి – సంపత్కుమార | డా॥ గంద్ర లక్ష్మణరావు | 28 |
| | కోవెల సంపత్కుమార సాహితీ వ్యక్తిత్వం | మాడభూషి శ్రీధర్ | 33 |
| | శ్రీమద్గురవేనమః | నమలికొండ బాలకిషన్‌రావు | 35 |
| | మా గురువుగారు – నేను | టి. శ్రీరంగస్వామి | 37 |
| | సహృదయ విమర్శకుడు – సంపత్కుమార | డా॥ శంకరమంచి శ్యాంప్రసాద్ | 40 |
| | ఆత్మీయ సంపద | ప్రొ॥ బన్న అయిలయ్య | 41 |
| | కైమోడ్పు | చేకూరి రామారావు | 45 |
| 2. | **విమర్శనా వ్యాసాలు** | | |
| | ప్రస్తావన (తెలుగు ఛందోవికాసం నుండి) | విశ్వనాథ సత్యనారాయణ | 46 |
| . | ఆత్మీయత | జువ్వాడి గౌతమరావు | 53 |
| | సంపత్సాహితీ జ్యోతి | డా॥ తుమ్మపూడి కోటేశ్వరరావు | 54 |
| . | సత్సంగం | డా॥ బి.వి.ఎన్.స్వామి | 57 |
| | ఒకడు సంపత్కుమార | ఆచార్య బేతవోలు రామబ్రహ్మం | 58 |
| | సాగిపోయిన సద్విమర్శ | కోవెల సుప్రసన్నాచార్య | 64 |
| | సాహితీ శాస్త్రవేత్త సంపత్కుమార | చలసాని ప్రసాద్ | 65 |
| | సహృదయ శేఖరుడు సంపత్కుమారుడు | వడలి మందేశ్వరరావు | 66 |
| | ఉద్యమ క్రియాశీలి | ప్రొ॥కె.జయశంకర్ | 67 |
| | విశిష్ట దృక్పథ నిర్దేశకుడు ఆచార్య సంపత్కుమార | ముదివేడు ప్రభాకరరావు | 68 |
| | మానవీయ సంబంధాల పునాది | డా॥ బి.నరేందర్ | 73 |
| | సంపత్కుమార సాహితీ ప్రస్థానం | ఆచార్య జె.రాఘవేంద్రరావు | 74 |
| | నిత్య రసజీవన | సుప్రసన్నాచార్య | 77 |
| | విశిష్ట విమర్శకుడు సంపత్కుమార | డా॥యు.ఎ.నరసింహమూర్తి | 78 |
| | సంపత్కుమారాంతర్మథనం | ఆచార్య నాయని కృష్ణకుమారి | 91 |
| | నేనూ–మా బాబాయిగారు | సుప్రసన్నాచార్య | 94 |
| | మా గురువు గారి గురించి | డా॥ బన్న అయిలయ్య | 95 |
| | ఉదాత్త విమర్శకుడు | ఆచార్య ఎస్వీ రామారావు | 98 |

| | | | |
|---|---|---|---|
| | మా నాన్న - సంపత్కుమారగారు | ఆచార్య కాత్యాయినీ విద్మహే | 101 |
| | విమర్శకుడుగా శ్రీశ్రీ పై సంపత్కుమార కొన్ని వివరణలు | డా॥ అద్దేపల్లి రామ్మోహన్‌రావు | 104 |
| | కోవెల సంపత్కుమారాచార్య పూర్వకవుల కావ్యదృక్పథాలు | డా॥ వెల్చాల కొండలరావు | 108 |
| | సాహిత్య విమర్శకుడు సంపత్కుమార | డా॥ సంగనభట్ల నరసయ్య | 112 |
| | వచన కవిత్వ విమర్శ - సంపత్కుమార | డా॥ గుమ్మన్నగారి బాలశ్రీనివాసమూర్తి | 118 |
| | సాహితీ విమర్శకుడు కోవెల | డా॥ వెలుదండ నిత్యానందరావు | 124 |
| | కోవెల - ఛందస్సు కోవెల | డా॥ కోదండ రామాచార్యులు | 126 |
| | సంపత్కుమార ఛందఃకృషి | డా॥ రేగులపాటి మాధవరావు | 128 |
| | సద్విమర్శకుడు కోవెల | డా॥ లక్ష్మణ చక్రవర్తి | 129 |
| | ఆధునిక సంప్రదాయ సాహిత్యాల వారధి- కోవెల | డా॥ వి.వీరాచారి | 131 |
| | అద్భుత భావనా ఝరి - ఆముక్త | డా॥ డింగరి నరహరి ఆచార్య | 132 |
| | కవిత కట్టిన కోవెల | కొలనుపాక కుమారస్వామి | 135 |
| | సంపత్ సుప్రసన్న | డి.వి.శేషాచార్య | 136 |
| | కవితా సరస్వతికి నైవేద్యం - సంపత్కుమార పద్యం | గన్నమరాజు గిరిజామనోహరబాబు | 137 |
| | అంతర్మథనం - ఒక వేదనా కావ్యం | డా॥ సముద్రాల కృష్ణమాచార్య | 141 |
| | వృద్ధబాలుడు | డా॥ శ్రీరంగాచార్య | 145 |
| | గత వైవిధ్యమే 'అపర్ణ' కావ్య వైశిష్ట్యం | డా॥ వెలుదండ నిత్యానందరావు | 149 |
| **3.** | **ఇంటర్వ్యూలు** | | |
| | సంపత్కుమారగారితో కొన్ని మౌలికాంశాల గూర్చి... | పొట్లపల్లి శ్రీనివాసరావు | 151 |
| | సాహిత్య పాఠశాలలో ఒకపూట-సంపత్కుమారగారితో ముఖాముఖి | మడిపల్లి దక్షిణామూర్తి | 155 |
| | వేదాంతాలూ సిద్ధాంతాలు కవిత్వంలో నిలబడవు | పంతంగి వెంకటేశ్వర్లు | 161 |
| **4.** | **సంపత్కుమారకు ఆశీస్సులు - అభినందనలు** | | |
| | మంగళాశాసనం | చిన్న జీయర్‌స్వామి | 164 |
| | అక్షరాభినందన | సి.నారాయణరెడ్డి | 164 |
| | లీలా విభూతి | లక్ష్మణ యతీంద్రులు | 165 |
| | అభినందన | పాములపర్తి సదాశివరావు | 165 |
| | వస్తు కథనం | మల్లంపల్లి శరభయ్య | 166 |
| | సంపత్కుమార షష్ఠిపూర్తి అభినందన విశేషాలు | | 167 |
| . | ప్రతిభాసంపత్తుకు శుభాభినందనలు | చేకూరి రామారావు | 168 |
| | తథాస్తు | బేతవోలు రామబ్రహ్మం | 170 |
| **5.** | **సంపత్కుమార స్వగతాలు కొన్ని** | | |
| | మా గురువులు | | 172 |
| | నా పర్యావలోకనం | | 178 |
| | అన్నమయ్య సంకీర్తనల నిర్మాణం | | 192 |
| . | ఆత్మీయం | | 196 |
| . | ఆత్మకథనం | | 198 |
| . | పద్యంవేరు - పద్య విద్య వేరు | | 200 |
| | శతమానం భవతి | | 205 |
| | తెలుగు ఛందోవికాసం - రెండవ ముద్రణ వేళ | | 207 |
| | సౌహృద సప్తపది | | 211 |
| | letter from Premananda kumar | | 212 |
| | సంపత్కుమార పుస్తకాలు - పురస్కారాలు | | 213 |

సంపాదకీయం

# సాహిత్యాభిరుచి ప్రదాత కోవెల సంపత్కుమారాచార్య

ఒకప్పటి భాషాధ్యాపకులు, సాహిత్యాధ్యాపకులు వారి బోధనంతా భాషాభిరుచి, సాహిత్యాభిరుచి పుట్టించుటకు, పాఠాలు చెప్పేవారు కాని కేవలం ఎలాగో ఒకలాగు పాఠ్యాంశాలు పూర్తిచేసి విద్యార్థులను పరీక్షలకు, పట్టాలకు తయారు చేయడానికి పాఠాలు చెప్పేవారు కారు.

వారు కేవలం ఆధ్యాపక పాత్ర మాత్రమే నిర్వహించేవారు కాదు, వాటితో పాటు సాహిత్య ప్రచార పాత్ర కూడా నిర్వహించేవారు. వారి భాషా సాహిత్య బోధన, మత, తాత్త్విక, దార్శనిక బోధకుల బోధనలా ఉండేది. వారికి భాషాభివృద్ధి, సాహిత్యాభివృద్ధి పట్ల అలాంటి లక్ష్యం, పట్టుదల ఉండేది. వారు వక్తల్లా కాక ప్రవక్తల్లా బోధించేవారు. అలాంటి భాషా సాహిత్యాల ప్రచారకుల్లాంటివారు అరుదే కాదు, అత్యరుదు.

స్వతహాగా వారు భాషా సాహిత్యాలను ఎప్పుడేకాని ఎంతో రుచితో, అభిరుచితో, శుచితో అధ్యయనం చేసేవారు. అలాగే ఇతరులకు కూడా బోధించారు. అందుకే వారికి అంతటా వారినారాధించే, అభిమానించే ఎంతోమంది శిష్యులున్నారు.

భాషా సాహిత్యాభివృద్ధియెడ వారికొక తపన వుండేది. వాటితోపాటు విమర్శనాత్మక దృష్టి, పరిశోధనాత్మక దృక్పథం వారికొక జీవ వేదనలాగుండేది. వాటి కొరకు వారి తుదిశ్వాస వరకు శ్రమించారు.

వారికి నాలుగు తరహాల ప్రేమలు ఉండేవి. ఒకటి భాషా సాహిత్యాల యెడ ప్రేమ, రెండవది విశ్వనాథ యెడ ప్రేమ, మూడవది లక్ష్మణ యతీంద్రులయెడ ప్రేమ, నాలుగవది జువ్వాడి గౌతమరావుగారి యెడ ప్రేమ. తక్కిన ప్రేమలన్నీ వారికి అటుతరువాతే ప్రేమలే.

వారు పండిత కుటుంబంలో జన్మించారు కనుక వారికి పాండిత్యం పుట్టుకతో, ఉగ్గుపాలతోపాటే అబ్బింది. అటు వారిని 'బాబాయ్' అని సంబోధించే సుప్రసన్న ఇటు సంపత్కుమార ఇరువురూ సాహిత్య కోవెలల్లాంటి వారే. ఇరువురూ మేటి వక్తలు, విమర్శకులు, అధ్యాపకులు, రచయితలు, వ్యాఖ్యానకర్తలు, పరిశోధకులు, నిత్య భాషా సాహిత్య కృషీవలులు, నిత్య విశ్వనాథారాధకులు. ఇరువురికీ సాహిత్యమే దైవం, సాహిత్యమే సత్యం, సాహిత్యమే శివం, సాహిత్యమే సుందరం.

సంపత్కుమార చాలానాళ్లు వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయునిగా పనిచేసి జగిత్యాల కళాశాలలో నేను ప్రిన్సిపాలుగా పనిచేస్తుండే రోజుల్లో (45 ఏళ్ల క్రితం) ఏ సిఫారసూ లేకుండా లెక్చరర్‌గా ఎంపికయ్యారు. వారి పాండిత్యం వలన ఆనాటి ఆధ్యాపకుల్లో అగ్రగణ్యులుగా భావింపబడేవారు. విద్యార్థులతో, సహఅధ్యాపకులతోనే కాదు, ఊళ్లోవాళ్లందరితో ఎంతో గౌరవభావంతో చూడబడేవారు. "ఆధ్యాపకుడంటే ఇలా ఉండాలి" అని అతనిని వారందరూ అంటూ ఉండగా నేనెన్నోసార్లు నా చెవులారా విని ఆనందించాను.

అందుకే వారు నిన్న మొన్న 'స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్' ఛైర్మన్‌గా ఎంపిక చేయబడిన డాక్టర్ జయప్రకాష్‌రావు, అంతకుపూర్వం తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఎంపిక చేయబడిన ఆచార్య అనుమాండ్ల భూమయ్య, న్యాయాధిపతిగా ఇపుడు వికారాబాద్‌లో కొనసాగుతున్న రాజేందర్ జింబో, డా. గంగ్ర లక్ష్మణరావు లాంటివారి నెందరినో పెంపొందించగలిగారు. ఎంతోమంది విద్యార్థుల్లో భాషా

సాహిత్యాలయెడ శ్రద్ధ, రుచి, అభిరుచి కలిగించగలిగారు.

జగిత్యాలలో వారి ఆధ్యాపకవృత్తి కేవలం క్లాస్‌రూమ్‌లకే పరిమితం కాక, క్లాస్‌రూమ్ బయటికి కూడా విస్తరించేది. ఆ రోజుల్లో వారెన్నో సాహిత్య సభలు, సదస్సులు, గోష్ఠులు వగైరా నిర్వహించి కళాశాలనొక సాహిత్య సాంస్కృతిక నిలయంగా, కాదు కాదు ఆలయంగా తీర్చిదిద్దేవారు. కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ, ధూళిపాళ శ్రీరామమూర్తి, తుమ్మపూడి కోటేశ్వరరావు, జువ్వాడి గౌతమరావు, సంగీత విద్వాంసులు నారాయణరావు మున్నగు వారినెందరినో ఆహ్వానించి వారిచే ఉపన్యాసాలిప్పించేవారు. అలా వారచట ఉన్నన్నాళ్లు ఆ కళాశాల సాహిత్య సాంస్కృతిక కార్యకలాపాలతో పండగలాంటి సందడితో నిండుగా ఉండేది.

ఎందరో విద్యార్థులే కాదు, పౌరులు కూడా సాయంకాలం కళాశాల గ్రౌండ్స్‌కు వచ్చి సంపత్కుమారతో చర్చాగోష్ఠులు జరిపేవారు. అలా వారినుండి తెలుసుకున్న వాటిని వారిప్పటికీ నెమరువేసుకుంటుంటారు. అలా సంపత్కుమారకు వారెచట పనిచేసినా విస్తృతమైన శిష్యకోటే కాక, అనేకానేక అభిమాను లుండేవారు. వారిలో నేనూ ఒకడిని.

ఈ సందర్భంగా వారికి చెందిన దేశాభిమానం, భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలలో వారి ప్రగాఢ విశ్వాసం, సామాజిక సాంఘిక స్పృహకు చెందిన వారి అవగాహన గురించి కూడా చెప్పాలి.

నా అభిప్రాయంలో వారికి వారి బలీయమైన భాషాభిరుచి సాహిత్యాభిరుచి, వారి జాతీయాభిమానం వలన, భారతీయ సంస్కృతీ సాంప్రదాయాల పట్ల వారికున్న దృఢ విశ్వాసం వలన, వారికి వాటి ద్వారా ప్రాప్తించిన సాంఘిక, సామాజిక దృక్పథం వలన అబ్బింది. అది వారితో సాంఘిక సామాజిక రాజకీయ ఆర్థిక విషయాల గురించి చర్చిస్తే తెలిసేది. వారికి వారి భాషా సాహిత్యాలకు చెందిన పునాదులు వారి దేశభక్తి వలన, సామాజిక సాంఘిక స్పృహ వలన లభించినవేనని నా దృఢ నమ్మకం.

ఒక దేశానికి చెందిన భాషా సాహిత్యాల, కళల యెడ ఒకరికి అభిమానం, ఆరాధనాభావం ఏర్పడాలంటే నా అభిప్రాయంలో అతనికి మొదట ఆ దేశ సాంప్రదాయాలయెడ, సంస్కార సంస్కృతుల, విలువలయెడ అభిమానం, ఆరాధనాభావం ఏర్పడాలి. అతనికి ఆతని జన్మభూమిపై తల్లిప్రేమలాంటి ప్రేమ ఏర్పడాలి. అతడాతని జన్మస్థలాన్ని తన తల్లిని, తండ్రిని, గురువును ప్రేమించినట్లు ప్రేమించగలగాలి. అలాంటివానికే ఆ దేశభాషపట్ల, దాని సాహిత్యం, కళలపట్ల సహజమైన ఆసక్తే కాదు అనురక్తి ఏర్పడుతుంది. తద్వారా సహజమైన అనుభూతి, అభివ్యక్తి ప్రాప్తిస్తుంది.

సంపత్కుమార అసలు సిసలైన దేశీయుడు. ఈ నేలను, దాని సంస్కృతీ సాంప్రదాయాలను, పరంపరను, చరిత్రను అమితంగా ప్రేమించినవాడు. అతనికి ఆ ప్రేమ ద్వారా అబ్బింది ఆతని భాషా సాహిత్యాలకు చెందిన ప్రేమ. ఇదే నా అభిప్రాయంలో ఆతని అసలు సిసలైన పాండిత్య రహస్యం, పరిశోధనా రహస్యం, ఆచార్య రహస్యం.

ఎచటుంది సంపత్కుమారాచార్య పాండిత్య పునాది అంటే మనం అచటికి పోయి పట్టుకోవలసి వస్తుంది. అదే విశ్వనాథ వారి సాహిత్య సాంప్రదాయం. అలాంటిది సాధారణంగా ప్రాచ్య సాంప్రదాయ పద్ధతిలో భాషా సాహిత్యాలు, తదితర విద్యలు నేర్చుకుంటే వస్తుంది, చదువుకుంటే వస్తుంది. అలా నేర్చుకున్నవారు సంపత్కుమారాచార్య.

జాతిని ప్రేమించేవాడే సకల విద్యలను, సాహిత్య సారస్వతాలను, భాషా భావాలను మేధతో కాక మనసుతో ప్రేమించగలడు. విశ్వనాథలా సంపత్కుమార కూడా ఈ దేశ మట్టిని దాని గట్టిని అమితంగా ప్రేమించాడు. అందువలననే అతడు అంత ఎదిగాడు, ఇతరుల ఎదుగుదలకు అంత పాటుపడ్డాడు. ఆ పాటు అతని పాండిత్య ప్రకర్ష కొరకు పడింది కాదు దేశంకొరకు, సమాజం కొరకు పడిన పాటు.

అతనికి కొన్ని సాహిత్య విలువలలో, సిద్ధాంతాలలో, క్రమశిక్షణలలో, నియమ నిబంధనలలో దృఢమైన విశ్వాసముండేది. ఆ విశ్వాసం చెట్టు

శాఖలకు చెందిన విశ్వాసం లాంటిది కాదు, చెట్టు వేర్లకు చెందిన విశ్వాసం లాంటిది. దానినే ఇంగ్లీషులో 'కన్విక్షన్', తెలుగులో హేతుబద్ధ విశ్వాసమంటారు, సాన, జల్లెడబట్టిన లాంటిది. వాటి ఆధారంగా వారు అనేకానేక సాహిత్య గోష్ఠులు జరిపేవారు. తాను నొవ్వక, ఇతరులను నొప్పించక మెప్పించే ప్రయత్నం చేసేవారు. వారి భావాలతో, విలువలతో ఎవరైనా ఏకీభవించకపోతే విభేదించేవారే కాని విరోధించేవారు కాదు. ఒక భావం కొరకు ఒక స్నేహితున్ని విరోధించి పోడగొట్టుకునే వారు కాదు. ఇష్టం కాకపోతే మౌనం వహించేవారు, లేక ఒక చిరునవ్వు చింది 'సరే మీ దారి మీది నాదారి నాది' అని వదిలేసేవారు. వాదంలో ఇష్టం కాకపోతే తప్పుకునేవారే కాని ఒప్పుకొనేవారు కాదు. అతనికి ఆతనిపై, ఆతని భాషా సాహిత్యాల అవగాహనపై అంత విశ్వాసం, దృఢ నమ్మకముండేది.

సంపత్కుమార వ్యక్తిగా చాలా 'సింపుల్'గా వుండేవారు. వారి కోరికలు మితమే కాదు, అతి మితం. వారికి తానొక పెద్ద పండితున్ని, విమర్శకున్ని, ఆధ్యాపకున్ని, రచయితనను అహంకారం ఎప్పుడూ ఏమాత్రం ఉండేది కాదు. చూడడానికి ఎంతో నిగర్వంగా, నిరాడంబరంగా ఋషిగా ఉండేవాడు కాని సన్యాసిగా కాదు. ఈ ప్రపంచంలో ఉంటూ కూడా దానికి అతీతంగా ఉంటున్న వారిలా అనిపించేవాడు, కనిపించేవాడు.

సంపత్కుమారాచార్యకు కొన్ని చిన్న చిన్న ఐహిక రుచులు, అభిరుచులుండేవి. అరుదైన ఆ సమయాలలో వారొక పండితునిగా కాక, సాధారణ మనుషుల్లోని మనిషిగా సాధారణ ఇష్టాగోష్ఠిగా, తనకిష్టమైన వారితో కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేసేవారు. అలా వారు పెద్ద ఆనందాలతో ఎంత తృప్తిపడేవారో చిన్న ఆనందాలతో కూడా అంత తృప్తిపడేవారు.

నావరకు నాకు సంపత్కుమారలో ఎంతో నచ్చిన విషయం వారి భాషా సాహిత్యాల ప్రచారం, వాటిని అత్యధికుల్లోకి తీసుక పోవడానికి వారు చేసిన ప్రయ్నతం. వారు ఎంత 'సాహిత్య కామియో' అంత 'సాహిత్య ప్రచార కామి'. వారికి భాషా సాహిత్య ప్రచార భావంలో ఇసుమంతయినా స్వభావం, స్వార్థభావం ఉండేది కాదు. భాషలు, సాహిత్యాలు, కళలు బ్రతకాలంటే వారివలె అలా నిష్కామంగా వాటి అభివృద్ధికి పాటుపడేవారే కావాలి. అలాంటి వారు మనకు ఎంత మంది లభిస్తే జాతి అంత బాగుపడుతుంది, భాషా సాహిత్యాలు అంత బాగుపడుతాయి. కాని ఏరీ అలాంటివారు? ఉన్నా ఎంతమంది?

ఈ రోజుల్లో వారి స్వంత సాహిత్య ప్రచారం చేసుకునే వారే తప్ప సదరు సాహిత్య ప్రచారం చేసేవారు అరుదే కాదు అతి అరుదు. అందుకే మన భాషలు, సాహిత్యాలు వెనుకబడుతున్నాయి. వాటిని అధ్యయనం చేసేవారు తగ్గుతున్నారు. మన సాహిత్య అధ్యయన అభ్యాస సభలకు పట్టుమని పదిమంది రారు. వచ్చేవారిలో కూడా చాలావరకు వారి బంధుమిత్రులు, కుటుంబీకులు, నిర్వాహకుల వలన ఏదో ఒక విధంగా లాభపడినవారే కాని నిజమైన సాహిత్యాభిమానులు, సాహిత్యప్రియులు చాలా తక్కువే. వారు కూడా ఎంతోమంది అవి ముగియకపూర్వమే వెళ్లిపోతూ వుంటారు. ఏదో మొక్కుబడిగా వచ్చినట్లు పెళ్లిళ్ళకు అక్షింతలు వేయడానికి వచ్చినట్లు. మన సాహిత్య సభలను, సదస్సులను చూస్తేనే తెలుస్తుంది మన భాషాసాహిత్యాభివృద్ధికి మనం చేస్తోన్న ప్రయత్నం, ప్రచారం ఎంతపాటిదో.

సంపత్కుమారాచార్య చనిపోవడం సాహిత్యానికి తీరని లోటు. సాహిత్యాభిమానులకు, సాహిత్యాభిలాషులకు, పరిశోధకులకు సందేహాలు తీర్చుకొనుటకు వారొక 'ఎన్‌సైక్లోపీడియా'గా, 'రిఫరెన్స్ పాయింట్'గా, పెద్ద దిక్కుగా ఉండేవారు. 'జయంతి' త్రైమాసిక పత్రికకు వారు సంయుక్త సంపాదకులుగా ఉంటూ ఎన్నో విలువగల సూచనలు అందిస్తూ ఉండేవారు. వారికి జయంతి సంపాదక మండలి తరఫున శ్రద్ధాంజలులు. వారి కుటుంబానికి మా ప్రగాఢ సంతాపాలు, సానుభూతులు.



# రసాత్మక ధిషణ

**– డా॥ సి.నారాయణరెడ్డి**

తెలుగు సాహిత్య విమర్శన రంగంలో గణనీయ విద్వన్మణి ఆచార్య కోవెల సంపత్కుమారాచార్య, గురుకుల పద్ధతిలో చిట్టిగూడూరులో చదువుకున్న ఆయనకు సాహిత్య, వ్యాకరణ శాస్త్రాలలో లోతైన పాండిత్యం ఏర్పడింది. ఎం.ఎస్. రాజలింగం గారి వంటి స్వాతంత్ర్య సమరయోధుల ప్రేరణతో ఏర్పడిన జాతీయ, దేశీయ భావాలు, తాను చదివిన హిందీ భాషా రచనలు సాహిత్య విమర్శన రంగంలో తనదైన మార్గం వేసుకోవడానికి దోహదం చేశాయి. సంపత్కుమార పండితునిగా, విమర్శకునిగా లోకానికి పరిచయం కావడానికి అతడు ఛందశ్శాస్త్రాన్ని గురించి సాధికారికంగా వ్రాసిన గ్రంథం 'తెలుగు ఛందోవికాసం'. తెలుగు అకాడమీ ప్రచురించిన 'ఛందఃపదకోశం', 'తెలుగు ఛందస్సుపై కొన్ని వెలుగులు' గ్రంథాలు ఛందో రంగంలో ఆయనను ఛందోంతరంగవేదిగా రుజువు చేశాయి.

ఛందరోరంగంలో ఈ రకమైన కృషిని ఆయన ప్రాచీన సాహిత్యానికే పరిమితం చేసుకోలేదు. 1970 ప్రాంతాల్లో 'వచన విద్య' నిర్మాణాన్ని గురించి చేసిన ఆలోచనలు ఛందఃప్రపంచంలో ఆయన కృషికి ఆధునికతను అద్దాయి. ఆచార్య చేకూరి రామారావుతో భారతి పత్రికలో చేసిన చర్చలు, వాదోపవాదాలు సాహిత్య విమర్శరంగంలో మేలిమి ఘట్టాలుగా నిలిచాయి. వచన పద్యాన్ని భావగణాల ఆధారంగా ఆవిష్కరించిన సంపత్కుమార వచన కవిత్వానికి లక్షణ నిర్దేశం చేసే లోతైన ఆలోచనలు చేశారు.

విశ్వనాథ సత్యనారాయణగారి సాహిత్యాన్ని అనేక కోణాల నుంచి వ్యాఖ్యానించగల పండితులలో ప్రముఖుడు కోవెల. శ్రీమద్రామాయణ కల్పవృక్షాన్ని తులనాత్మక దృష్టితో, శిల్ప భూమికతో సంపత్కుమార విశ్లేషించిన తీరు విశ్వనాథ సాహిత్యాన్ని సామాన్యులకు సన్నిహితం చేసింది. భారతీయ దృక్పథంతో దేశీయతా స్ఫూర్తితో విశ్లేషించిన సంపత్కుమార తన విమర్శన మార్గం దేశీయమైందని తన రచనల ద్వారా తర్వాతి కాలంలో నిరూపించుకున్నారు.

తెలుగు సాహిత్య విమర్శకు సంపత్కుమార చేసిన సేవ మౌలికమైంది. మరువలేనిది. పాశ్చాత్య ప్రభావంతోనే తెలుగులో సాహిత్య విమర్శ వెలువడిందనేది నిశ్చితమైన విషయమే అయినా తెలుగు సాహిత్యానికి ప్రత్యేక విమర్శన మార్గం ఉందని తన సిద్ధాంత గ్రంథం "ఆధునిక సాహిత్య విమర్శ; సాంప్రదాయికరీతి" ద్వారా నిరూపించారు. కట్టమంచి నుండి శ్రీశ్రీ వరకు పది మంది విమర్శకులను ఎన్నుకుని వారి సాహిత్య విమర్శలో కనిపించే ఆలంకారిక భూమికలను చర్చించడంతోపాటు 'రస' విషయంలో ఈ పదిమంది చేసిన మౌలిక ప్రతిపాదనలను విశ్లేషించారు. ఇది ఒకరకంగా తెలుగువారి రసవరివస్యను వికాసాన్ని చర్చించింది. సంపత్కుమార తెలుగుకవులు, విమర్శకులపై అలంకార శాస్త్ర ప్రభావాన్ని చర్చించడమే కాకుండా తెలుగువారు అలంకార శాస్త్రానికి ఇచ్చిన ఉపాయనాన్ని ఈ గ్రంథంలో చర్చించారు. ఈ రకంగా తెలుగువారు కూడా ఒక ప్రత్యేక అలంకార శాస్త్ర నిర్మాణం చేశారని వారు సంభావించారు. ఈ దృష్టితో ఆలోచిస్తూ నన్నయ, తిక్కన, నాచన సోమన, పోతనల రచనల్లో కవితా ధర్మాలుగా చెప్పుకున్నవి నూతన ఆలంకారిక మార్గాలని నిరూపించారు. ఛందస్సు, అలంకార శాస్త్రం ఈ రెండూ నేపథ్యంగా తెలుగువారి అలంకారశాస్త్రాన్ని, పద్య విద్యా రహస్యాన్ని వికాస దృష్టితో పరిశీలించాలని ప్రణాళికలు వేసుకున్నారు.

సంపత్కుమార ఆధునిక సాహిత్య వికాస విషయంలో దేశీయతా దృష్టితో సాహిత్య వివేచన చేశారు. నవ్య సంప్రదాయవాదంపై మౌలిక ప్రతిపాదనలు చేశారు. దిగంబర కవులకు ధీటుగా సుప్రసన్న, వేనరెడ్డి, పేర్వారంలతో కలిసి 1967, 69 ప్రాంతాల్లో 'చేతనావర్తం' సంకలనాలు వెలువరించారు. వచనా కవితా వికాసంలో చేతనావర్తం ప్రధానఘట్టం. వచన కవితా నిర్మాణానికి గాఢతను, అనుభూతిని, ఆధ్యాత్మిక పార్శ్వాలను ఇది జోడించింది. ఇటీవల వస్తున్న, వచ్చిన సాహిత్య ధోరణులపై ఇటీవలి వరకు తన వాణిని ప్రత్యేకమైన బాణీతో వినిపిస్తూనే ఉన్నారు.

పద్య, గేయ, వచన కవితా మార్గాలలో ప్రౌఢకవిగా సంపత్కుమార పేరు తెచ్చుకున్నారు. తొలి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=541**